# బి ఆర్ ఎస్ తోనే అభి వృద్ధి సాధ్యం

## -మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్





**వర్ధన్నపేట/ఫిబ్రవరి 5 (జర్నలిస్ట్ వార్త);**
బి ఆర్ ఎస్ తోనే అభి వృద్ధి సాధ్యం మని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం1వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి తుమ్మల యాకన్న, 10వ వార్డు అభ్యర్థిని తుమ్మల అరుణ-శ్రీధర్ తరపున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ ప్రతి ఇంటికి వెళ్లి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, గతంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కారు గుర్తును గెలిపించడం ద్వారా వార్డుల అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.